ప్రజాశక్తి
ఆదివారం 19 జనవరి 2025 | 8 పేజీలు




ప్రకాశం | బాపట్ల



ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి స్వామి

ఎన్టీఆర్‌ది విగ్రహం కాదు..

తెలుగుజాతి ఆత్మగౌరవానికి చిహ్నం

మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

ఎన్టీఆర్‌ది విగ్రహం కాదని, తెలుగుజాతి ఆత్మగౌరవానికి చిహ్నమని మంత్రి డోలాశ్రీ బాలవీరాంజనేయస్వామి, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య అన్నారు. టంగుటూరు మండలం, తూర్పునాయుడుపాలెంలో మాజీ సిఎం నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు, మంత్రి స్వామి, దామచర్ల సత్య పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగాలపై చెరగని ముద్ర వేశారన్నారు. రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చి.. బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలిచారని తెలిపారు. రూ.2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా గృహాలు పేదలకు అందించిన ఘనత ఎన్టీఆర్‌దే అని తెలిపారు. తెలుగు మహిళలందరి నోట 'అన్నా' అని పిలిపించుకున్న ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, టిడిపి అధ్యక్షులు కామని విజయకుమార్, బెల్లం జయంతిబాబు, సర్పంచి తల్లపనేని రవికుమార్, ఉప సర్పంచి డాలు వెంకటరావు, మక్కెన వెంకటరావు పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో కేన్సర్‌కు క్లిష్టమైన సర్జరీ

3లో

ఈ సారైనా..సజావుగా సాగేనా.?

- 20 నుంచి మళ్లీ రీసర్వేకు సన్నద్ధం
- గతంలో జరిగిన రీసర్వేలో 8,400కు పైగా ఫిర్యాదులు
- తాజాగా రెవెన్యూ సదస్సుల్లోనూ 16,800 భూసమస్యలపై అర్జీలు



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మరోసారి రీసర్వేకు రెవెన్యూ యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఈ నెల 20 నుంచి భూములపై రీసర్వేకు క్షేత్రస్థాయి సిబ్బంది సిద్ధంగా ఉండాలని జేసీ గోపాలకృష్ణ ఇప్పటికే ఆదేశాలిచ్చారు. ఆయన దీనిపై ప్రత్యేక సమావేశం నిర్వహించి.. ఎలా చేయాలో విధివిధానాలు రెవెన్యూ యంత్రాంగానికి తెలియజేశారు. అయితే గతంలో జరిగిన రీసర్వేలో అనేక తప్పిదాలు జరిగాయి. డ్రోన్‌లతో పాటు ఆధునిక పరికరాలు వినియోగించి భూములపై సర్వే చేశారు. పాసుపుస్తకాలు ఇచ్చారు. అనేక సమస్యలు వచ్చాయి. పాసుపుస్తకాల్లో ఒక సర్వేనెంబరులో ఉన్న రైతుల అందరిపేర్లు చేర్చారు. దీంతో ఒక రైతుకు ఎకరం పొలం ఉంటే ఆయన పాసుపుస్తకంలో ఆయనతో పాటు ఆ సర్వేనెంబరులో పది మంది రైతులుంటే వారి పేర్లు కూడా చేర్చారు. దీనిపై పెద్దఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. భవిష్యత్‌లో వీటి వల్ల అనేక చిక్కులు వస్తాయని రైతులు అప్పట్లోనే ఆందోళన వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీసర్వేలో 8,400కు పైగా ఫిర్యాదులు అందాయి. అనేక సమస్యలు వచ్చాయి. హద్దులు, సర్వే నెంబర్లు, వెబ్‌ల్యాండ్ సమస్యలు, మ్యుటేషన్లు వంటివి వచ్చాయి. ఇక ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లోనూ భారీగా భూ సమస్యలపై అర్జీలు అందాయి. 16,800 వరకూ వచ్చాయి. వీటిలో 3,200 అర్జీలు పరిష్కారం చేశారు. మిగతా వాటిని పరిశీలించి పరిష్కారం చేయాల్సి ఉంది. ఇక జిల్లాలో 38 మండలాల్లో మళ్లీ రీసర్వే చేయనున్నారు. అన్నిరకాల భూములపై సర్వే చేసి రికార్డులను సరిచేయాల్సి ఉంది. ఇప్పటివరకూ వచ్చిన ఫిర్యాదులను కూడా ఈ సర్వేలోనే పరిష్కరించాల్సి ఉంది. లేకుంటే అవి శాశ్వత భూసమస్యలుగా మారే ప్రమాదం ఉంది. రియల్‌ఎస్టేట్ వ్యాపారుల వల్ల కూడా చాలా సమస్యలు, వివాదాలు తెరపైకి వచ్చాయి. సక్రమంగా హద్దులు చూపక పోవడం, ఆక్రమణలు, ఎక్కడో సర్వే నెంబర్లు చూపి వేరే చోట రిజిస్ట్రేషన్లు చేయడం వంటివి జరిగాయి. అసైన్ భూములను కబ్జా చేసి ప్లాట్లను వేశారు. కనిగిరి ప్రాంతంలో ఇటీవల పెద్దఎత్తున ఇలాంటి అక్రమాలు వెలుగుచూశాయి. జగనన్న కాలనీలకు సేకరించిన భూముల్లోనూ అక్కడక్కడా సమస్యలు ఉన్నాయి. తమకు ఇచ్చిన భూములను లాగేసుకున్నారంటూ ఇప్పటికీ బాధితుల నుంచి ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి. ఏదేమైనా ఈ నెల 20 నుంచీ జరిగే రీసర్వేలోనైనా సమస్యలు పోతాయని భావిస్తున్నారు. విధివిధానాలు ఇప్పటికే జేసీ మండల స్థాయి, గ్రామస్థాయి సిబ్బందికి తెలియజేశారు. వాటి వివరాలు కూడా గ్రామసభలు పెట్టి అక్కడ రైతులు, జనం ముందుంచుతారు. అందరి ఆమోదం పొందాకే రికార్డులు తయారు చేయాలన్నది ప్రభుత్వ ఆదేశం. జిల్లాలో 4.78 లక్షల మంది భూమి కలిగిన యజమానులున్నారు. వీరిలో మధ్యతరహా రైతులు 2.62 లక్షల మంది, చిన్న రైతులు 1.29 లక్షల మంది ఉన్నారు. వీరికి సంబంధించిన అన్ని రకాల భూములను రీసర్వేలో పొందుపరచాలి. నిజ మైన హక్కుదారులను గుర్తించి వారి పేర్లతో రికార్డులు తయారు చేయాల్సి ఉంది. ఈ ప్రక్రి యే సవాలుగా మారింది. ఎందుకంటే రీ సర్వే లోనే అన్ని రకాల చిక్కులను తొలగించి గ్రామ సభల ఆమోదం తర్వాత రికార్డులు తయారుచేయాల్సిన అవసరం ఉంది.



మాట్లాడుతున్న మంత్రి అనగాని

కరువు రహిత రాష్ట్రమే లక్ష్యం

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని

ప్రజాశక్తి-రేపల్లె

మాజీ సిఎం నందమూరి తారక రామారావు ఆశయాలు నెరవేర్చేందుకు ఆనాడు తలపెట్టిన నదుల అనుసంధాన ప్రక్రియను కొనసాగించి.. రాష్ట్రాన్ని కరువు రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం నుండి కూటమి సర్కార్ రూ.11,425 కోట్లకు నిధులు సేకరించడం ఆహ్వానించగదగిన శుభపరిణామమన్నారు. నష్టాల్లో ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమను ▶ 2లో

స్వచ్ఛ బాపట్ల..అందరి బాధ్యత..

- ఇంటి నుంచే స్వచ్ఛత కార్యక్రమాలు మొదలుపెట్టాలి..
- కలెక్టర్ వెంకటమురళి



ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ప్రతి మూడో శనివారం 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ జె.వెంకటమురళి అన్నారు. శనివారం బాపట్లలోని రాజీవ్‌గాంధీ కాలనీ 3వ వార్డులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ జె.వెంకటమురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు కలిసి.. జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది దేశంలోనే పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పిలుపునివ్వడం జరిగిందన్నారు. కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కడప జిల్లా మైదుకూరు పట్టణంలో ప్రారంభించారన్నారు. రాష్ట్ర మొత్తం ఈ కార్యక్రమాన్ని ఏక దీక్షతో నిర్వహించే విధంగా పూర్తిస్థాయిలో సూచనలు చేశారన్నారు. ప్రతి వార్డు, గ్రామ, పట్టణ, జిల్లాలో పరిశుభ్రతను ఎలా పాటించాలి అనేది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. మన ఇంటి నుండి పరిశుభ్రతను మొదలు పెట్టాలన్నారు. మన ఇంట్లో ఉండే చెత్తను మూడు రకాలుగా విడగొట్టాలన్నారు. తడి, పొడి, ప్రమాదకరమైన చెత్తను వాటిని విడివిడిగా చేయాలన్నారు. తడి చెత్త కుళ్లిపోయి ఎరువుగా మారుతుందన్నారు. ఇది రైతులకు, మన పెరట్లోని చెట్లకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పొడి చెత్త కుళ్లే స్వభావం లేనిదన్నారు. వీటిని మన ఇంటి దగ్గర పారిశుధ్య కార్మికులు వచ్చి సేకరిస్తారన్నారు. ప్రమాదకరమైన వస్తువులను కొనుగోలు చేసేందుకు అనేక సంస్థలు పోటీపడుతున్నాయని అన్నారు. ఈ మూడు రకాల చెత్తను పంచాయతీలలో పంచాయతీరాజ్, పట్టణాల్లో మున్సిపాలిటీలు సేకరించడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికీ ఒక ఆర్‌ఎఫ్ ఐడిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు దాన్ని స్కాన్ చేసి మీరు ఎన్ని బకెట్ల చెత్తని ఇస్తున్నారో ▶ 2లో



నాటకోత్సవాలలో కళాకారుల అభినయం

కళలు సంస్కృతికి ప్రతిరూపాలు

'ఎన్టీఆర్' నాటకోత్సవాలు ప్రారంభం

8లో

కరువు రహిత రాష్ట్రమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

గట్టెక్కించేందుకు ఆర్థిక సహకారం అందించిన ప్రధాని మోదీకి మంత్రి అనగాని కతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్‌గా తీర్చిదిద్దేందుకు కషి చేస్తున్నారని వివరించారు. కేంద్ర సహకారంతో రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ నిర్మాణం తిరిగి ప్రారంభమైందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయడమే కూటమి ప్రభుత్వ ఆశయమని పేర్కొన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల అభివద్ధికి దీటుగా రాష్ట్రాన్ని అభివద్ధి చేసేందుకు కూటమి సర్కార్ కతనిశ్చయంతో పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ ఏర్పాటు, సూర్యఘర్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీ ద్వారా సోలార్ ఎనర్జీ ఏర్పాటుకు ప్రభుత్వం చేయూతనందిస్తుందని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చే దిశగా కూటమి సర్కార్ అడుగులు వేస్తుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రతి విద్యార్థికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికీ సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్ల భూమి, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు భూమిని ఇచ్చేందుకు విధివిధానాలు రూపొందించిందన్నారు. సంక్షేమం, అభివద్ధి ఆశయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అనంతరం రూ.60 లక్షల విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ పంతాని మురళీధరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్, మంత్రి వ్యక్తిగత సహాయకులు ధర్మతేజ పాల్గొన్నారు.

స్వచ్ఛ బాపట్ల..అందరి బాధ్యత..

(మొదటిపేజీ తరువాయి)

లెక్కిస్తుందన్నారు. తద్వారా పాయింట్లు ఇవ్వడం జరుగుతుందని, ఎక్కువ పాయింట్లు వచ్చిన వారికి ప్రోత్సాహకాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. ప్రజలందరూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్లాస్టిక్‌ను వాడకుండా ఉంటే సగం పర్యావరణాన్ని కాపాడిన వాళ్ళం అవుతామన్నారు. అందరూ ఈ రోజు నుండి ప్లాస్టిక్ వాడటం ఆపేసి జనపనార, నేతతో తయారు చేసిన వస్తువులను వాడాలన్నారు. శుభకార్యాలలో స్టీల్ గ్లాసులు, స్టీల్ ప్లేట్లు వాడి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు.

బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ప్రజలు ఇంటి పన్ను, నీటి పన్నులను సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివద్ధికి దోహద పడాలన్నారు. బాపట్ల,అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, బాపట్ల శాసనసభ్యులు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కలసి ప్రజలతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి గ్లోరియా, బీసీ సంక్షేమ శాఖ అధికారి శివలీల, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహశీల్దార్ సలీమా, రెడ్‌క్రాస్ నారాయణభట్టు పాల్గొన్నారు.

చిన్నారులకు అన్నప్రాసన

ప్రజాశక్తి - పంగులూరు

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మండల పరిధిలోని జాగర్లమూడి వారిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉందన్నారు. ముఖ్యంగా మహిళల విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరిసపాడు సిడిపిఒ కష్ణకుమారి, పద్మజ, అనిత తదితరులు పాల్గొన్నారు.

సమాచారం లేకుండానే ఇళ్లు కూల్చివేత

బాధితుల ఆవేదన

ప్రజాశక్తి - పంగులూరు

తమకు ముందస్తు సమాచారం గానీ, ఎలాంటి నోటీసు గానీ ఇవ్వకుండానే రెవెన్యూ, హైవే అధికారులు క్రేన్లు తీసుకొచ్చి తమ ఇల్లును నిలువునా కూల్చి వేశారని మండల పరిధిలోని భగవాన్ రాజుపాలెం గ్రామ పేదలు ఆవేదన వ్యక్తం చేశారు. భగవాన్ రాజుపాలెంలోని ఫ్లైఓవర్ దగ్గర శుక్రవారం ఫ్లై ఓవర్ బ్రిడ్జికి దక్షిణమున, పడమర వైపు కొన్ని ఇళ్ళను కూల్చి వేశారు. వర్షపు నీరు, మురుగునీరు పోకుండా ఇళ్లలోకి వస్తున్నాయని, దానివలన తాము ఇబ్బంది పడాల్సి వస్తుందని గ్రామస్తులు రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఫిర్యాదు చేశారు. మంత్రి ఆదేశాల మేరకు అధికారులకు ఈ చర్యలకు పాల్పడ్డారు. అయితే అధికారులు తమకు చెప్పకుండానే తమకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండానే తమ ఇళ్ళను కూల్చివేస్తున్నారని బాధితులు వాపోయారు. ఇళ్ల కూల్చివేతలోనూ వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల ఇళ్లను మాత్రమే కూల్చి వేస్తున్నారని తెలిపారు. రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా 2011లో తమ స్థలాలను అధికారులు తీసుకున్నారని తమకు కేవలం రూ.20 వేల రూపాయలు మాత్రమే ఇచ్చారని అన్నారు. వారి స్థలం పోను మిగతా వాటిలో తమ జీవనం కొనసాగిస్తున్నామని, వాటిని కూడా లేకుండా చేసేందుకు అధికారులు పథకం ప్రకారం కూచివేతకు సిద్ధపడాలని వ్యక్తం చేశారు.

ఇల్లు కూల్చివేస్తే మేము ఎక్కడికి వెళ్లాలి.

అధికారులు తమ ఇళ్లను కూల్చివేస్తే తాము ఎలా జీవించాలని దళిత కాలనీకి చెందిన నాగిపోకు ఏసురత్నం ,సిరిమల మేరీమ్మ ఆవేదన చెందారు. తమకు ఈ ఇల్లు తప్ప ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని, రెక్కాడితే గాని డొక్కాడని తమ జీవితాలకు నివాసం ఎక్కడ దొరుకుతుందని వారు వాపోయారు.



ఇళ్లు కూల్చుతున్న దృశ్యం

వృద్ధ దంపతులకు నివాసం లేకుండా చేశారు.

వద్ధ దంపతులైన రాయపాటి హనుమంతరావు నాగభూషణమ్మకు నివాసం లేకుండా అధికారులు చేశారని పలువురు గ్రామస్తులు తెలిపారు. వృద్ధ దంపతులు కిన్ని సంవత్సరాలుగా రేకుల షెడ్ లోనే ఉంటున్నారని ఆ షెడ్డుని అధికారులు శుక్రవారం క్రేన్ ద్వారా పడగొట్టారని తెలిపారు.

నష్టపరిహారం చెల్లించిన స్థలాన్నే తీసుకుంటున్నాం.

తహశీల్దారు, సింగారావు.

హైవే అధికారులు 2011లో రోడ్డు విస్తరణ సమయంలో నష్టపరిహారం ఇచ్చి తీసుకొన్న స్థలాలను మాత్రమే ఇప్పుడు వారికి అప్పచెబుతున్నామని, ఎవరి మీద కక్ష సాధింపు చర్యలు లేవని తహశీల్దారు సింగారావు తెలిపారు. హైవే అధికారులకు తాము హద్దులు చూపించడం కోసమే వెళ్లామని, మిగతా మొత్తం హైవే అధికారులు చూసుకుంటారని ఆయన చెప్పారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి -పంగులూరు

కీర్తిశేషులు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని కొండమూరు గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైటల్ హెల్త్ కేర్ వెల్ఫేర్ సొసైటీ మరియు ఒంగోలు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకష్ణ మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవానికి నందమూరి తారక రామారావు ఒక ప్రతీక అని తెలిపారు. ఆన వర్ధంతి సందర్భంగా ప్రజలకు వైద్య సేవలు అందించటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వైద్య శిబిరంలో 170 మందికి ఉచితంగా ఓపి, బీపీ, షుగర్, పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైటల్ హెల్త్ కేర్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ వందనం, ప్రముఖ జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ కె. సౌమిత్ర పల్లవ్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గోపి, శ్యామ్ కుమార్ ,అనిల్ ,వైటల్ హెల్త్ కేర్ ఆర్గనైజర్ రాజేష్, ప్రాక్టీషనర్ ఎం. శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హోంమంత్రిని కలిసిన కల్లుగీత కార్మికులు

ప్రజాశక్తి - చీరాల

మద్యం దుకాణాలను కల్లు గీత కులాలకు కాకుండా కార్మికులకు కేటాయించాలని ఏపీ గౌడ, ఇడిగా, శెట్టి బలిజ,శ్రీ సైన, యుత కల్లు గీత కార్మిక సంఘం కార్యనిర్వహక గౌరవాధ్యక్షుడు కాసాని రాము కోరారు. అమరావతిలో హోంమంత్రి వంగలపూడి అనితను కలసి ప్రభుత్వం కేటాయించే మద్యం దుకాణాలు కల్లు గీత కార్మికులకు కేటాయించాలని కోరుతూ శనివారం వినతి పత్రం అందజేశారు..ఈ సందర్భంగా కాసాని రాము మాట్లాడుతూ ప్రభుత్వం కల్లు గీత కులాలకు మద్యం దుకాణాలు కేటాయించకుండా కార్మికులకు కేటాయించాలని కోరారు.ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి- భట్టిప్రోలు

డ్వాక్రా గ్రూపుల్లోని నిరక్షరాస్య మహిళలను అక్షరాస్యులుగా తీర్చి దిద్దేందుకు ఉల్లాస్ వాలంటీర్లు కృషి చేయాలని ఎంపిపి డివి. లలిత కుమారి తెలిపారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు జాలాది ధనలక్ష్మి అధ్యక్షతన మండల సమాఖ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మహిళా అక్షరాస్యత కోసం నిర్దేశించిన మూడు పుస్తకాలను వారికి అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. ఎంపిఎం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ స్త్రీనిధి , ఉన్నతి, సిఐఎఫ్, విఆర్ఎఫ్ రుణాలను 100శాతం రికవరీ చేయాలన్నారు. ఈ కారక్రమంలో జడ్‌పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి , ఎంపిడిఒ వెంకట రమణ , ఎంఇఒ దేవరాజు, ఇఒపిఆర్‌డి ఊహరాణి, మండల సమాఖ్య కార్యనిర్వహక సభ్యులు, యానిమేటర్లు ఉల్లాస్ విద్యా వాలంటీర్లు, సిసిలు, ఎంఎస్ఎలు తదితరులు పాల్గొన్నారు.

కోరం లేకుండానే మండల సమావేశం

ప్రజాశక్తి - పంగులూరు

మండల సర్వసభ్య సమావేశం కోరం లేకుండానే శనివారం నిర్వహించారు. మొత్తం 13 ఎంపిటిసిలు ఉండగా కేవలం నలుగురు మాత్రం సమావేశానికి హాజరయ్యారు. ఆ నలుగురితోనే సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎపిపి తేళ్ల నాగమ్మ, కళ్ళం వారి పాలెం ఎంపిటిసి ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, కోటపాడు ఎంపిటిసి తాటిపర్తి సామ్రాజ్యం, కొండమూరి ఎంపిటిసి గుర్రం కళ్యాణి మాత్రమే హాజరయ్యారు. మిగతా తొమ్మిది మంది ఎంపిటిసిలు గైర్హాజరయ్యారు. కోరం కాకుండానే సమావేశం నిర్వహించడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేశారు. ఎంపిడిఒ స్వరూప రాణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలువురు అధికారులు పాల్గొని తమ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని చదివి వినిపించారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి రాయిని ప్రమీల, ఇఒపిఆర్‌డబి సుమంత్, పంచాయతీరాజ్ ఎఇ గడ్డం హనుమంతరావు, ఆర్డబ్ల్యుఎస్ ఎఇ శివయ్య, సిడిపిఒ కష్ణకుమారి, ఎఒ సుబ్బారెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - పర్చూరు

అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపిపి మేక ఆనంద్ కుమారి పేర్కొన్నారు. మండల పరిషత్ సమావేశం హాలులో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా అధికారులు కృషిచేయాలన్నారు. వివిధ పథకాల గురించి సర్పంచులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎఒ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవద్దు అని చెప్పారు. వ్యవసాయ శాఖ , ఎఫ్ సి ఐ ఆధ్వర్యంలో చెరుకూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. 104 వాహన వైద్యాధికారి ఏకాంబరేశ్వర రావు మాట్లాడుతూ 35 నుండి 40 సంవత్సరాల ఉన్నవారు క్రమం తప్పకుండా బీపీ,షుగర్ థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఇఒఆర్‌డి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్రా, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని పంచాయతీల్లో చేపట్టాలన్నారు. . ఎంపిడిఒ ప్రద్యుమ్న కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో 90 శాతం అభివద్ధి పనులు ఎన్ఆర్ఈజీఎస్ చట్టు కింద జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ వెంకట్రామయ్య, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ఆదివారం 19 జనవరి 2025



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

యువత అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ హెచ్‌ఆర్ కో ఆధ్వర్యంలో టెక్ మహీంద్రా కంపెనీ జాబ్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ యువత కృషితో భవిష్యత్తుకు లక్ష్యాలను నిర్దేశించుకుని ముందడుగు వేయాలన్నారు. ఉన్నత చదువులు చదివి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడమే తల్లిదండ్రులకు మీరిచ్చే బహుమతి అన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఇప్పుడే ఆర్థిక వ్యవస్థ కుదుటపడుతుందని పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు కచ్చితంగా వస్తాయన్నారు. ఇసుక దర్శిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జాబ్ ఫెయిర్‌కు 250 మంది యువతీ యువకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఐటీ కంపెనీ ఫాంగ్ టెక్ ల్యాబ్ అధినేత జిల్లెల్లముడి వెంకట్, హెచ్‌ఆర్ కంపెనీ ప్రతినిధి కార్తీక్ పాల్గొన్నారు.



పరిసరాలు శుభ్రం చేస్తున్న సిబ్బంది

స్వచ్ఛ వాతావరణం నెలకొల్పాలి

హౌసింగ్ కార్పొరేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

నివాస ప్రాంతాలలో స్వచ్ఛ వాతావరణం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హౌసింగ్ కార్పొరేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.శ్రీనివాస ప్రసాద్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ జిల్లా కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. సిబ్బంది తొలుత కార్యాలయ ఆవరణలో చిల్లచెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వెంకట్రావు, మేనేజర్ పి.సుజాత, అసిస్టెంట్ మేనేజర్లు శంకరరావు, ఎస్.శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయంలో డివిఆర్ బాక్స్ చోరీ

ప్రజాశక్తి- సంతమాగులూరు

మండలంలోని వెల్లలచెరువు బస్టాండ్ సెంటర్‌లో షిరిడీ సాయిబాబా ఆలయంలో సీసీ కెమెరాలకు వినియోగించే డివిఆర్ బాక్స్ చోరీకి గురైందని ఆలయ పూజారి నాగలింగం సౌభాగ్య శర్మ శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పూజారి నాగలింగం సౌభాగ్య శర్మ శనివారం ఉదయాన్నే ఆలయంలోకి వచ్చి చూడగా, గుడి ప్రక్కన ఉన్న గది తలుపులు తెరిచి ఉన్నాయి. డివిఆర్ బాక్స్ అపహరణకు గురైనట్లు గుర్తించి ఫిర్యాదు చేశారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - నగరం

మండల పరిధిలోని చిన్నమట్లపూడిలో రోడ్డు నిర్మాణానికి రూ.1.16 కోట్లు నిధులు మంజూరైనట్లు టీడీపీ నాయకుడు షేక్ కరీముల్లా తెలిపారు. ఈ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో మంజూరైన ఈ రోడ్డు మళ్లీ కూటమి ప్రభుత్వం రావటంతో ప్రారంభం కావడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, ఎంపీడీవో శ్రీనివాసరావు, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు చింతల సుబ్బారావు, షేక్ అబ్దుల్ మునాప్, పార్టీ నాయకులు సుబ్బారావు, ఆళ్ల పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో సదుపాయాలు కల్పించాలి

జిల్లా కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గృహనిర్మాణ శాఖ ద్వారా ఏర్పాటైన కొత్త లేఅవుట్‌లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. గృహ నిర్మాణ శాఖ, అనుబంధ శాఖల అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. నూతనంగా ఏర్పడిన లేఅవుట్‌లలో 40 శాతం గృహ నిర్మాణాలు జరిగితే రహదారులు నిర్మిస్తామని కలెక్టర్ చెప్పారు. సదరు లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తే నిర్మాణాలు మరింత వేగం పుంజుకుంటాయన్నారు. ప్రాథమిక సమస్యలన్నీ పరిష్కరించడానికి యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 287 లే అవుట్‌లు ఉండగా పిఎంఏవై కింద పక్కా గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. లబ్ధిదారులు వేగంగా నిర్మించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాలలోని లేఅవుట్‌లను మున్సిపాలిటీ అధికారులు స్వాధీనం చేసుకోవాలన్నారు. 287 లే అవుట్‌లలో అత్యవసరంగా 195 సిసి రోడ్లు నిర్మించాలని గుర్తించినట్లు చెప్పారు. 95 లే అవుట్‌లకు సురక్షిత తాగునీరు సరఫరా చేయాల్సి ఉందన్నారు. పిఎంఏవై కింద ప్రభుత్వం మంజూరు చేసే ఆర్థిక సహాయం రూ.2.50 లక్షలకు పెరగడం సంతోషదాయకమని కలెక్టర్ అన్నారు. నగదు పెంచి ఇస్తున్న పథకానికి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ శరవేగంగా జరుగుతుందన్నారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం కింద 90 రోజుల పని దినాలు కల్పిస్తామన్నారు. నెలరోజుల గడువులో మరుగుదొడ్ల నిర్మాణాల లక్ష్యాలను అధిగమించాలన్నారు. జిల్లాలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారుల సర్వే పూర్తయిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, జిల్లా గహ నిర్మాణ శాఖ పీడి వెంకటేశ్వర్లు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట మురళి

జీజీహెచ్‌లో కేన్సర్‌కు క్లిష్టమైన సర్జరీ

ఒంగోలు ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ వెల్లడి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కేన్సర్ రోగికి క్లిష్టమైన సర్జరీని వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. రక్త నాళాలకు సోకిన కేన్సర్ (విపుల్ సర్జరీ)కి సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కిషన్ శస్త్ర చికిత్స ద్వారా నయం చేశారు. సర్జరీ జరిగిన వారం రోజుల లోపు రోగిని ఇంటికి పంపించటం గమనార్హం. ఒంగోలు జిజిహెచ్‌లో శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.ఏడుకొండలరావు మాట్లాడుతూ కొత్తపట్నం మండలం ఈతముక్కలకు చెందిన సిహెచ్ రమణ(50) అనే మహిళ పసికర్లు వ్యాధిలో జిజిహెచ్‌లో చేరిందన్నారు. ఆకలి మందగించటం, కడుపు ఉబ్బరం, కడుపులో నొప్పి వంటి లక్షణాలు ఉండటంతో ఈమెకు ప్రాథమిక పరీక్షలు నిర్వహించగా కేన్సర్‌గా తేలిందన్నారు. దీంతో వైద్యుల పర్యవేక్షణలో శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారన్నారు. ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో 10 నెలల క్రితం కేన్సర్ విభాగాన్ని ప్రారంభించామన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులలో ఈ సర్జరీ 8 నుంచి 10 లక్షల ఖర్చు అవుతుందన్నారు. ఈ సమావేశంలో సివిల్ సర్జన్ ఆర్‌ఎంఒ డాక్టర్ మాధవీ లత, అనస్తీషియా వైద్యులు డాక్టర్ త్రినాధ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలరావు

మాధవరాకు మంత్రి స్వామి నివాళి

ప్రజాశక్తి-కొండపి: కొండపి మండలం వెన్నూరులో పోతినేని మాధవరావు మృతదేహానికి మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి నివాళులర్పించారు. అనంతరం కుటుంభసభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఏఎంసీ చైర్మన్ జి.రామయ్యచౌదరి, మండల అధ్యక్షుడు యలమందనాయుడు, బత్తుల నారాయణస్వామి, నరసారెడ్డి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.


నిబద్ధతతో పనిచేయాలి: సిఐ

ప్రజాశక్తి-కొండపి: కొండపి సర్కిల్ ఆఫీస్‌లో మర్రిపూడి, పొన్నలూరు, కొండపి పోలీస్ సిబ్బందితో డ్రిల్ నిర్వహించారు. ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, అదే విధంగా డ్యూటీలో నిబద్ధతతో పని చేయాలని, సిబ్బంది కేటాయించిన గ్రామాల్లో కోడి పందాలు, పేకాటలు, అసాంఘి కార్యక్రమాలు జరగకుండా చూసుకోవాలని సిఐ సోమశేఖర్ తెలిపారు. సిబ్బందికి కుటుంబ సమస్యలు ఉన్నా, డ్యూటీ విషయంలో ఇబ్బందులు ఉన్నా ఎటువంటి విషయాలు అయినా కానీ గ్రీవెన్స్ రోజు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు ప్రేమ్ కుమార్, అనుక్, రమేష్ పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వే

ప్రజాశక్తి-మద్దిపాడు

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపులో భాగంగా సర్వే చేపట్టినట్లు మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని నాగన్నపాలెం, తెల్లబాడు గ్రామాల్లో శనివారం సర్వే చేపట్టారు. ఎస్సీ కాలనీలోని పరిస్థితులు, వేతనాలు, కులవ్యవక్షకు గురవుతున్నారా? లాంటి వివరాలు సేకరించినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామారావు, చిరంజీవి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



వేలిముద్రలు సేకరిస్తున్న దృశ్యం

హస్తినాపురంలో రెండు ఇళ్లలో చోరీ

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని హస్తినాపురంలో దొంగలు బీభత్సం సష్టించారు. అర్ధరాత్రి తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసుకొని చోరీలకు పాల్పడ్డారు. హస్తినాపురంలో నివాసముండే వసుంధర సమీపంలోనే తన తల్లి ఇంట్లో నిద్రిస్తుంటుంది. ఇదే క్రమంలో రాత్రి వెళ్లి తిరిగి తెల్లవారు జామున ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపులు పగలగొట్టి ఉన్నాయి. ఇంట్లో దాచుకున్న సుమారు 12 సవర్ల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు ఇదే ఇంటి పక్కనే నివాసముంటున్న ఏనుమర్తి వీర వెంకట సత్యనారాయణ ఇంట్లో సైతం దుండగులు చోరీకి తెగపడ్డారు. ఇంటి యజమాని సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళగిరి వెళ్లి వచ్చే సరికి చోరీ జరిగింది. బంగారపు ఉంగరంతో పాటు వెండి వస్తువులు అపహరణకు గురయ్యాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. చోరీ జరిగిన ఇళ్లలో ఇప్పటికే క్లూస్ టీం సభ్యులు విలువైన సమాచారాన్ని సేకరించారు. కాగా ఘటన స్థలాన్ని చీరాల వన్ టౌన్ సిఐ శ్రీనివాసరరావు చేరుకొని చోరీపై వివరాలను సేకరించారు.

పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-బాపట్ల

కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి పురుగు మందు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాపట్ల టౌన్ సిఐ రాంబాబు తెలిపిన వివరాలు ప్రకారం.. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని దుగ్గిరాలకు చెందిన మురళీకృష్ణ తన భార్య సౌజన్యతో కలిసి శుక్రవారం సూర్యలంక బీచ్‌కి వచ్చారు. సాయంత్రం బాపట్లకు వచ్చి ఓ ప్రైవేట్ లాడ్జిలో దిగారు. లాడ్జి గదిలో వీరిద్దరి మధ్య జరిగిన వివాదంతో మురళీ కృష్ణ (26) పురుగు మందు తాగాడు. మురళీకృష్ణ భార్య సౌజన్య బాపట్ల ఏరియా వైద్యశాలకు తీసుకెళ్లింది. పరిస్థితి విషమించడంతో గుంటూరు తరలించాలని వైద్యులు సూచించారు. దీంతో మురళీ కృష్ణను గుంటూరు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు సిఐ తెలిపారు. మతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

జారిపడి వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు మండలంలోని తాటిచెర్ల గ్రామానికి చెందిన బొమ్మని లక్ష్మమ్మ(70) బాత్‌రూమ్‌లో కాలుజారి కింద పడటంతో తల నేలకు తగిలి తీవ్ర రక్తస్రావం అయింది. పెద్ద శబ్దం రావటంతో గమనించిన కుటుంబ సభ్యులు లక్ష్మమ్మను హుటాహుటిన గిద్దలూరు వైద్యశాలకు తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

దేవాలయాల్లో చోరీ

ప్రజాశక్తి-కొల్లూరు

కొల్లూరు మండల పరిధిలోని చిలుమూరు గ్రామం కృష్ణా నది ఒడ్డున లక్ష్మీ తిరుపతమ్మ దేవాలయం, కనకదుర్గాదేవి ఆలయాలలో దుండగులు చోరీలకు పాల్పడ్డారు. శనివారం ఉదయం ఆలయాలను పరిశీలించగా తలుపులు పగలగొట్టి ఉన్నాయి. అమ్మవారి బంగారు నగలు, మరికొన్ని వస్తువులు హుండీలో కొంత నగదు మొత్తం రూ.70 వేల విలువైన సొత్తును దొంగిలించినట్లు ఆలయాల ధర్మకర్త యార్లగడ్డ సుబ్బారావు ఫిర్యాదు చేశారు. కొల్లూరు పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ జి.ఏడుకొండలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అట్రాసిటీ కేసుపై విచారణ

ప్రజాశక్తి-నాగులప్పలపాడు

మండలంలోని ఉప్పుగుండూరులో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై పోలీసులు విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన కందుల ప్రవీణ్‌ను ఒంగోలు గోపాలనగర్‌కు చెందిన హరిణిలక్ష్మి, మరో యువతి యామిని చౌధరి ప్రేమ పేరుతో మోసం చేశారని, రూ.30 లక్షలు తీసుకొని ఇంకా డబ్బులు ఇవ్వాలని వేధిస్తుండటంతో ప్రవీణ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని ప్రవీణ్ తండ్రి డానియెల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. డబ్బులు ఇవ్వకుంటే వీడియోలు సోషల్ మీడియాలో పెట్టి పరువు తీస్తానని, కులం పేరుతో తిట్టడంతో తన కుమారుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. శనివారం డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ఉప్పుగుండూరులోని కందుల డానియల్ ఇంటివద్ద పరిసర ప్రాంతాల్లో ప్రజలను విచారించి పలువురి నుంచి వాంగ్మూలం నమోదు చేశారు. ఈ సందర్భంగా దళిత యువకుడిని మోసంచేసి మృతికి కారకులైన హరిణి లక్ష్మి, యామిని చౌధరిలను శిక్షించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆయన వెంట ఎస్‌ఐ బి.శ్రీకాంత్, దళితహక్కుల పరిరక్షణ సమితి జిల్లా అద్యక్షులు నీలం నాగేంద్రరావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, కాకుమాను రవి, తానికొండ ఆనంద్ తదితరులు ఉన్నారు.

బింగినపల్లిలో రీసర్వేపై అవగాహన

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలంలోని బింగినపల్లి గ్రామంలో శనివారం రెవెన్యూ అధికారులు రీసర్వేపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ టి.రవి మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుంచి 40 రోజులు పాటు గ్రామంలోని భూములపై రీసర్వే చేయనున్నట్లు తెలిపారు. రీ సర్వే నిర్వహించే ముందుగానే ఆ సర్వే నంబర్‌లోని రైతులకు తెలియపరుస్తామన్నారు. రైతులందరూ అందుబాటులో ఉండి భూములపై ఏదైనా సమస్య ఉంటే పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రతి రైతుకు భూమి ఆన్‌లైన్‌లో చెక్ చేసుకోవటం, తప్పులు ఉంటే సరి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ ప్రసాద్, సర్వేయర్ బ్రహ్మం, సర్పంచ్ జెట్టి విజయలక్ష్మి, టీడీపీ నాయకులు సన్నెబోయిన మాలకొండయ్య, నీటి సంఘం అధ్యక్షుడు పూడి రోసిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మండల ప్రత్యేక అధికారిగా చిట్టిబాబు

ప్రజాశక్తి-వేటపాలెం



మండల ప్రత్యేక అధికారిగా చీరాల పశుసంవర్ధక శాఖ ఎడిఎ సజ్జా చిట్టిబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కషి చేస్తానన్నారు. గతంలో మండల ప్రత్యేక అధికారిగా పని చేసిన డిఎల్‌డిఒ రాజేష్ మూడు నెలల క్రితం సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర ప్రాంతానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో చిట్టిబాబు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చిట్టిబాబుకు పలువురు అధికారులు అభినందనలు తెలిపారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి -కారంచేడు

ఆటో డ్రైవర్లు రహదారి భద్రతా ప్రమాణాలు పాటించాలని ఎస్ఐ వెంకట్రావు తెలతిపారు. రహదారి భద్రతా వారోత్సవాల్లో ఆటో డ్రైవర్లకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

గోకులాల షెడ్ల ప్రారంభం

ప్రజాశక్తి -యద్దనపూడి

మండల పరిధిలోని అనంతవరం గ్రామంలో నిర్మించిన గోకులాల షెడ్లు, సిసి రోడ్లను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శనివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. పశుపోశకులను ప్రోత్సాహించడం కోసం కషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రవి కుమార్, ఎపిఒ రమేష్ బాబు, సిఐ శేషగిరిరావు, ఎస్ఐ రత్న కుమారి పాల్గొన్నారు.



వరికూటి అశోక్‌బాబుతో హిజ్రాలు

అశోక్‌బాబుకు సన్మానం

ప్రజాశక్తి- వేమూరు

హిజ్రాలను చులకన భావంతో చూడరాదని వేమూరి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు తెలిపారు.రాష్ట్ర రాజకీయాలలో మొదటిసారి హిజ్రాలకు రాష్ట్ర సాంస్కతిక కళాకారుల విభాగంలో పదవి కల్పించేందుకు కషి చేసిన వరికూటి అశోక్ బాబును శనివారం సన్మానించి కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ హిజ్రాలకు ఎలాంటి జీవనోపాధి అవకాశాలు లేకపోవటంతో బిక్షాటన చేస్తూ, పలు శుభకార్యాలకు నత్యాలు చేస్తూ, చాలి చాలని సంపాదనతో కాలం వెళ్లబుచ్చుతున్నట్లు తెలిపారు. హిజ్రాలు నేటి సమాజంలో అనేక అవమానాలతో పలు విధాలుగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో వైసిపి గెలుపుకు తమ వంతు కషి చేస్తామని ఈ సందర్భంగా హిజ్రాలు తెలిపారు.

మహిళా మార్ట్ ప్రారంభం

ప్రజాశక్తి - చీరాల

మహిళలు ఆర్థికంగా అభివద్ధి చెందాలని, అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ తెలుగుదేశం వారి అండగా ఉందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక సురేష్ మహల్ సమీపంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా మార్ట్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్,రూరల్ ప్రాంతాలలో పొదుపు సంఘాల ద్వారా మహిళలకు రుణాలను అందిస్తూ చేతివత్తుల గల వారికి సబ్సిడీ లోన్లను అందిస్తూ వారి ఆర్థిక ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రషీద్, ఎపిఎం మధుసూదన్ రావు, మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మనిషి ఎన్‌టిఆర్ : మంత్రి


ప్రజాశక్తి - పంగులూరు

కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ ప్రజల మనిషి అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సినీ, రాజకీయ రంగాలలో రాణించి ప్రజల హదయాల్లో చెరగని ముద్రను వేసుకున్నారని పేర్కొవన్నారు. మండల పరిధిలోని జాగర్లమూడివారి పాలెంలో ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కెవి.సుబ్బారావు, బాలిన రామ సుబ్బారావు, జాగర్లమూడి మోహన్‌రావు, ధూళిపాల వీరనారాయణ, జరుగుల ఆంజనేయులు, అల్లం నేని బ్రహ్మానంద స్వామి, గుర్రం ఆదిశేఖర్, బోరెడ్డి ఓబుల్‌రెడ్డి, నార్ని సుబ్బారావు పాల్గొన్నారు అదేవిధంగా మండల పరిధిలోని కొండమూరు , కొప్పెరపాడు, కొండ మంజులూరు, బయట మంజులూరు, ముప్పవరం, గ్రామాల్లో ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పంగులూరులో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి : తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని దశదిశలా చాటిన మహానీయుడు కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఎన్‌టిఆర్ వర్ధంతి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం శింగరకొండపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్, సుజల రక్షిత శుద్ధి కేంద్రాన్ని, ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులతో నిర్మించిన నూతన సిసి రోడ్డును మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. అదేవిధంగా కాకానిపాలెం ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నందమూరి కళాపరిషత్ అధ్యక్షుడు మన్నంత్రిమూర్తులు, టిడిపి బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నాగినేని రామకష్ణ, మాజీ సర్పంచి సందిరెడ్డి శ్రీనివాసరావు, మాజీ జడ్‌పిటిసి సింగు సుబ్బాయమ్మ, మాజీ సర్పంచి పొడపాటి విజయలక్ష్మి, కౌన్సిలర్ మాగులూరి పద్మావతి, కంప రజని, షేక్ జహీరా, లహరి, అత్తులూరి రమేష్, చిన్న శ్రీనివాసరావు,కాకాని అశోక్, కాకాని శ్రీనివాసరావు, మురకొండ శ్రీధర్, వడ్డపల్లి పూర్ణ, ముప్పనేని హనుమంతరావు, షేక్ మహబూబ్, షేక్ ఖాసిం, రహీం, రహిమాన్, షేక్ మొహిద్దిన్, పవన్ ,నర్రా శ్రీను, సుధాకర్. వంశీకష్ణ ,రామాంజనేయులు పాల్గొన్నారు.



రేపల్లెలో నివాళులర్పిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె : టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తారక రామారావు తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని కాపాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కష్ణ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ పంతాన్ని మురళీధర్ రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోడపాటి శ్రీనివాసరావు, మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్, టిడిపి నాయకులు వెనిగళ్ళ సుబ్రమణ్యం, జివి. నాగేశ్వరరావు, పట్టాభి రామారావు, పాల్గొన్నారు.

వేటపాలెం : టిడిపి వ్యవస్థాపకులు, కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గడియార స్తంభంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే కొండయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు అంద ్జేశారు. అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోగుపర్తి బాలకష్ణ, పల్లపోలు శ్రీనివాసరావు, జాగబతుని పోతురాజు, నాగు చుండూరి రామకష్ణ పాల్గొన్నారు.

బాపట్ల: నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు అని బాపట్ల ఎమ్మెల్యే వేగేశ న నరేంద్ర వర్మ తెలిపారు. ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం స్థానిక ఏరియా వైద్యశాలలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ,పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, మాజీ ఎంపిపి మానం విజేత, తోట నారాయణ, వి. వెంకటేశ్వరరావు, పి.సరోజిని పాల్గొన్నారు.

అప్పికట్లలో...

బాపట్ల మండలం అప్పికట్లఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అప్పికట్ల సర్పంచి గుత్తికొండ రజిని రాజేష్, టిడిపి జిల్లా కార్యదర్శి ఇనుగంటి గాంధీ, ఆకురాతి రాజేశ్వరి, భర్తీపూడి సర్పంచి ఆచంట అమరేష్, సాగునీటి సంఘం అధ్యక్షుడు ఇనగంటి శ్రీకాంత్, టిడిపి నాయకులు విజయ్ కుమార్, ఆచంటి రమేష్ జయంతి, కుర్ర సాయిబాబు, కుర్ర ప్రభాకర్ రావు, అమర్నాథ్, ఇనుగంటి సత్యనారాయణ, హుస్సేన్ బుడా తదితరులు పాల్గొన్నారు.

చీరాల : టిడిపి వ్యవస్థాపకులు, కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచిన మహనీయులు అని ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య అన్నారు. ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం రక్తదాన శిబిరాన్ని, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పొగడదండ రవికుమార్, గజవల్లి శ్రీనివాసరావు, డేటా నాగేశ్వరరావు, గూడూరు శివరాం ప్రసాద్, చంద్రమౌళి, భద్రయ్య ఎంఆర్‌ఎఫ్ రమేష్‌చ చిరుపాటి సురేష్, మొహిద్దిన్ సుబ్బులక్ష్మి, మల్లేశ్వరి, మున్సిపల్ కౌన్సిలర్సు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహానేత ఎన్‌టిఆర్ అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వేమూరు : టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండల పరిధిలోని కొల్లూరు, దోనేపూడి, వెల్లటూరు, భట్టిప్రోలు, మూల్పూరు,కూచిపూడి, యడ్లపల్లి గ్రామాల్లో ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజక పరిధిలోని అన్ని మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేదరమెట్ల : టిడిపి వ్యవస్థాపకులు తారకరామారావు వర్ధంతి ఘనంగా సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరం, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు జాగర్లమూడి జయకష్ణ, చెన్నుపాటి హరిబాబు, జాగర్లమూడి వీరాంజ నేయులు, మేదరమెట్ల శ్రీనివాసరావు ,మన్నే కోటేశ్వరరావు ,మన్నే సుబ్బారావు, మంద నాగేశ్వరరావు, అన్నంగి దేవసహాయం ,బాచిన బాలయ్య ,నరసింహారావు కర్నాటి పూర్ణ చంద్రరావు, కర్నాటి సుబ్రహ్మణ్యం, రాజేష్ ,మునునూరి వెంకటరావు, శ్రీనివాసరావు మస్తాన్‌రావు పాల్గొన్నారు.

కొల్లూరు : కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మైనేని మురళీకష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

కారంచేడు : టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల శెట్టి శ్రీహరి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కారంచేడు గ్రామంలోని కష్ణకాలవ సెంటర్ వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బాలిగ శివ పార్వతి , ఎంపిటిసి నక్కల శేషారత్నం,చాగంటి లక్ష్మీనారాయణ, అగ్రికల్చర్ చౌదరి , జాగర్లమూడి ప్రహ్లాద్ , పోతిని ఉదయ్, నల్లగొర్ల శ్రీరాములు పోతిని నాగేశ్వరరావు పాల్గొన్నాం

యద్దనపూడి : మండల పరిధిలోని వింజనంపాడు లో కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి. రామారావు వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచి ఎన్.రాంగారావు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ఢిల్లీలో వినిపించారన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి వజ్జా సుబ్బారామయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.




కొల్లూరులో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు


చెరుకుపల్లి : టిడిపి వ్యవస్థాపకులు, కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. చెరుకుపల్లి టిడిపి కార్యాలయం, కావూరు, నడింపల్లి గూడవల్లి గ్రామాల్లో ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎంఆర్‌కె.మూర్తి, దివి రాంబాబు, మల్లాది రామకష్ణ, బోలగాని సుబ్బారావు, దాసరి రమణ తదితరులు పాల్గొన్నారు.



మార్టూరులో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి



చీరాలలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య



బాపట్లలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



పొన్నలూరులో మాట్లాడుతున్న మంత్రి స్వామి



మద్దిరాలపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయ్ కుమార్



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు

బలహీనవర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

మాజీ ముఖ్యమంత్రికి ఘన నివాళి

పలుచోట్ల అన్నదానం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కందుకూరు రోడ్డు వద్ద ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు దామచర్ల సత్యనారాయణ (సత్య) పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు చూపిన బాటలో మనందరం నడవాలన్నారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని సత్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేల్పుల సింగయ్య, చీమకుర్తి కృష్ణ, మించల బ్రహ్మయ్య, సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, కూనపురెడ్డి, వెంకట సుబ్బారావు, షేక్ సంధాని భాష, మందలపు గాంధీ చౌదరి, సుదర్శి ప్రసాదరావు, ఇమ్మడిశెట్టి రామారావు, చిగురుపాటి శేషగిరి, కనిగిరి వెంకటేశ్వర్లు, గాలి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కొండపి: సంక్షేమానికి ప్రతిరూపం ఎన్టీ రామారావు అని మారిటైం బోర్డు చైరన్ దామచర్ల సత్య అన్నారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు కొండపి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ బలహీన వర్గాల ఆశా జ్యోతి స్వర్గీయ ఎన్టీ రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ జి.రామయ్య చౌదరి, స్టేట్ మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాయపాటి సీతమ్మ, బొడ్డపాటి యలమందనాయుడు, నరసారెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్లు తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, బత్తుల నారాయణస్వామి, ఖాయేషా, బొద్దులూరి ప్రసన్నలక్ష్మి, బూదవాటి సోమయ్య, నన్నూరి సుబ్బరామయ్య, ముక్కు ప్రసాదు, దేపూరి సుబ్బారావు పాల్గొన్నారు.

కామేపల్లిలో..

టంగుటూరు: జరుగుమల్లి మండలంలోని కామేపల్లిలో ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు మారిటైం బోర్డు చైర్మెన్ దామచర్ల సత్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి మండల టీడీపీ అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు, ఏలూరి రాంబాబు, పోటు శ్రీనివాస మురళి, పార్టీ ప్రధాన కార్యదర్శి నరాల సోమయ్య, కొండపి నియోజకవర్గ కార్య నిర్వాహక కార్యదర్శి బత్తిన పూర్ణ, కొమ్మాలపాటి కృష్ణ, రావి నాగేశ్వరరావు, నలదల రామారావు, దగ్గుమాటి సుబ్బారెడ్డి, కొండూరి శివ కోటి రెడ్డి చదలవాడ బ్రహ్మేంద్రం, పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పోతుల నివాళి

ఎన్టీఆర్‌కు మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి కొండపి రోడ్డులోని యస్ఎల్‌టిసీ ఆవరణంలో జరిగింది. ఈ సందర్భంగా పోతుల రామారావు మాట్లాడుతూ తెలుగు వారి అత్మ గౌరవానికి ప్రతీకగా నిలచి, పేద వాడికి కూడు, గూడు, గుడ్డ కల్పించి వారి జీవితాలలో వెలుగులు నింపిన మహానుభావుడు ఎన్టీఆర్ అన్నారు. అటు సినీ రంగానికి ఇటు రాజకీయ రంగానికి చెదరని ముద్ర వేసుకున్న గొప్ప దార్శనికుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్ర్యమంలో టీడీపీ నాయకులు పమిడి సుబ్బానాయుడు, కసుకుర్తి శ్రీధర్, చిడిపోతు కోటేశ్వరరావు, తొట్టెంపూడి కొండయ్య, చిడిపోతు లక్షమయ్య, గుదిపూడి నరసింహారావు, రావూరి సతీష్ బాబు, నార్నే హరిబాబు, ఈదర్ శ్రీనివాసరావు, కామినేని కోటేశ్వరరావు, నవులూరి సురేంద్ర, నెలపాటి శంకర్, చిరు వ్యాపారులు సంఘం నాయకులు తదితరులు వున్నారు.

కొత్తపట్నం: కొత్తపట్నం, అల్లూరు గ్రామాల్లో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గజమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ద్వారా బాకుల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గేనం సుబ్బారావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ జంపాల రామచంద్రరావు, సింగిరి శ్రీను, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు: స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి శనివారం మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు జాతికి, తెలుగు భాషకి దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి మాజీ అధ్యక్షుడు మండవ ప్రసాద్, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, నాయకులు కర్ణ కోటిరెడ్డి, పిల్లి వెంకటనారాయణ, మండవ మురళి మోహన్, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, సన్నబోయి నరసింహం, మోరుబోయిన మాల్యాద్రి, నేలపాటి బ్రహ్మయ్య, మండల తెలుగు యువత అధ్యక్షుడు తానికొండ మహేంద్ర, అనుమోలు సుధాకర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముండ్లమూరు: ముండ్లమూరు బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి గొట్టిపాటి లక్ష్మి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ జానకిరామయ్య, నీటి సంఘం డిసి ప్రెసిడెంట్ కంచుమటి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీలు వర్గాని పౌలు, కొక్కెర నాగరాజు, సర్పంచి కూరపాటి నారాయణస్వామి, మాజీ సర్పంచులు గజ్జల సుబ్బారెడ్డి, జిల్లలమూడి చౌదరి, నీడమానూరు శ్రీనివాసరావు, ఇందూరి పిచ్చిరెడ్డి, బద్రి గోపాల్ రెడ్డి, చావా బ్రహ్మయ్య, మానం నరసింహారావు, ఎంపీటీసీలు చింతలపల్లి పాలపర్తి సుబ్బారావు, మాజీ ఎంపీటీసీలు సుంకర రాఘవరెడ్డి, నీటి సంఘం ప్రెసిడెంట్ బేతా కోటిరెడ్డి, బిజం సుబ్బారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, బేతపూడి రామారావు, పులిపాడు వెంకటేశ్వర్ల రెడ్డి, మేదరమెట్ల వీరనారాయణ, అంకం బోట్లు, తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి: ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కొత్త సినిమా హాల్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఎన్టీ రామారావు కారణజన్ముడని పేర్కొ న్నారు. ఆయన ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని పేర్కొన్నారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. 5000 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ఎన్ఆర్ఐ తక్కెళ్ళ పాటి రమేష్, మన్నం ప్రసాద్, కాట్రగడ్డ రమణయ్య, ఎడ్లపల్లి రాంపురం, గొల్ల పూడి సుబ్బారావు, జి.రాఘవరావు, వేల్పుల శ్రీనివాసరావు, కందిమల్ల గంగాధర్ రావు, పూనాటి వెంకట్రావు, వార్డు కౌన్సిలర్లు గొల్లపూడి రమాదేవి, గోరంట్ల అంజలి, చీమకుర్తి వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పాలడుగు వెంకట నారాయణ, రావిపాటి రాంబాబు, రాయపాటి శ్రీనివాస రావు, ఇస్తర్ల ఏడుకొండలు, రంపతోటి అంకారావు, ఏ.శేషయ్య పాల్గొన్నారు.

మద్దిపాడు: మద్దిపాడులో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ హాజరై అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి సెక్రెటరీ అడకస్వాములు, సీనియర్ నాయకులు మండవ రంగారావు, మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు, మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరు నాగేశ్వరావు, గ్రామ అధ్యక్షులు కడియాల రఘుబాబు, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మండవ జ యంత్ బాబు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లూరి రామచంద్రయ్య, మండవ గోపీచంద్, ముళ్ళూరి మురళి, నల్లూరి సం జీవరావు, పోతినేని రామయ్య, నర్రా సురేష్ బాబు, నల్లూరి అనూష, మనసాని నరేన్, చెన్నుపాటి వంశీకృష్ణ, ఉప్పు టూరి మహేష్, నల్లూరి వెంకట్రావు, పాటిబండ్ల అంజయ్య, నాతాని సుధీర్, సుభాష్ పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: మండలంలోని ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు శనివారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎన్టీ ఆర్ విగ్రహాలకు టీడీపీ నాయకులు నివాళులర్పించారు. మద్దిరాలపాడులో ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలలా చాటిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. నాగులప్పలపాడులో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మారెళ్ళ వెంకటశేషయ్య ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో గుమ్మడి సాయిబాబా, కాకర్ల లక్ష్మివరప్రసాదు, మనోజ్, మద్దిరాలపాడు సర్పంచ్ స్వర్ణ అనురాధ, షేక్ ఖాజావలి దివి పున్నారావు, సునీల్ శివకృష్ణ, కాట్రగడ్డ చంద్రబాబు పాల్గొన్నారు.



కామేపల్లిలో నివాళులర్పిస్తున్న సత్య, టీడీపీ నాయకులు



చీమకుర్తిలో నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



శింగరాయకొండలో అన్నదానం చేస్తున్న దామచర్ల సత్య

ఉపాధిలో అక్రమాలపై ఆగ్రహం

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలంలో జరిగిన జాతీయ ఉపాధి హామీ పనుల్లో అక్రమాలపై పీడీ జోసఫ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కొండపిలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రజా వేదిక జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ జి.జోసఫ్‌కుమార్, విజిలెన్సు అధికారి పి.ఝాన్సీరాణి, ఏపీడీ వెంకటస్వామి, ఎంపీడీవో రామాంజనేయులు పాల్గొన్నారు. పలు అక్రమాలపై అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రతి పంచాయతీ దొంగ మస్టర్లు, పనులు చేయకుండాలనే చేసినట్లు చూపించడం, కొలతలలో మాయ, వాలంటీర్ల బినామి పేర్లు, పీల్డు అసిస్టెంట్లకు హాజర్లు, మరణించిన వారికి మస్టర్లతో గ్రామ సభలో అక్రమాల చిట్టా బయటపడింది. అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పీడీ జోసఫ్ కుమార్

గ్రామాల్లో పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ముండ్లమూరు

గ్రామాల్లో పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో జనార్ధన్ అన్నారు. ముండ్లమూరు మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ సుంకర సునీత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మొదటిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ దివస్ కార్యక్రమం గురించి గౌరవ సభ్యులతో చర్చించారు. కార్యక్రమంలో నిర్వహించాల్సిన పనులపై ఎంపీడీవో ఆర్ జనార్ధన్ వివరించారు. సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ ఎటువంటి చెత్తాచెదారాలను వేయరాదన్నారు. గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలను విరివిగా నిర్వహించాలన్నారు. అనంతరం అభివృద్ధి కార్యక్రమాలపై సర్వసభ్య సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ టి.రత్నరాజు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలో శనివారం నాడు నవోదయ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండల విద్యాశాఖ అధికారి కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నడుమ ఈ పరీక్షలు నిర్వహించారు. 486 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 262 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ప్రభుత్వ హైస్కూల్లో 246 మంది విద్యార్థులకు 119 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 240 మంది విద్యార్థులకు 143 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ప్రభుత్వ హైస్కూల్‌లో అబ్జర్వర్‌గా డిఎస్కేవి ప్రసాద్, బాలికల హైస్కూల్లో అబ్జర్వర్‌గా రవిచంద్ర వ్యవహరించారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-మద్దిపాడు

టీడీపీ జెండా మోసిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుంటామని, ఆపద సమయాలలో వారికి అండగా ఉంటామని మండల టిడిపి అధ్యక్షులు మండవ జయంత్ బాబు అన్నారు. మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన పలువురు కార్యకర్తలకు శనివారం ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలోని అరుంధతి నగరకు చెందిన జెన్నేపోగు పవన్ (పౌలు)కు రూ.10 వేలు, పూనూరి రామయ్యకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా జయంత్ బాబును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో నల్లూరి రామచంద్రయ్య, నల్లూరి సంజీవరావు, నర్రా సురేష్, నల్లూరి అనూష, మండవ గోపిచంద్, పోతినేని రామయ్య, మలసాని నరేన్, నాతాని సుధీర్, పాటిబండ్ల అంజయ్య పాల్గొన్నారు.



నాటిక పోటీలకు హాజరైన ఎంఎల్ఏ ఏలూరి సాంబశివరావు

ప్రేక్షకులు అభినందనీయులు

ప్రజాశక్తి - యద్దనపూడి

నేటికీ నాటికలను ఆదరిస్తున్న ప్రేక్షకులు అభినందనీయులని ఎంఎల్ఏ ఏలూరి సాంబశివరావు అన్నారు. మండలంలోని అనంతవరంలో ఎన్‌టిఆర్ కళా పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న రెండు తెలుగు రాష్ట్రాల నాటికల పోటీలు శనివారం రాత్రితో ముగిశాయి. చివరి రోజు పోటీలను శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిషత్ నాటికల పోటీలు నిర్వహణ అంత శులభం కాదని అన్నారు. మొదట ఎన్టి రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. విడాకులు కావాలి, (అ)సత్యం, జనరల్ బోగీలు నాటికలు ప్రదర్శించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకట స్వామి, నెహెమ్యారావు, రంగయ్య చౌదరి, రావిపాటి సీతయ్య, కనపర్తి నాగేశ్వరావు, ఆదినారాయణ, పరిషత్ అధ్యక్షులు గుదే పాండు రంగారావు, వెంకటేశ్వర్లు, వంశీ, మండవ శ్రీనివాసరావు, తారక, పెడవల్లి వెంకటరావు, ఎం నరేంద్ర పాల్గొన్నారు.



వైసిపి సర్పంచిని టిడిపిలోకి ఆహ్వానిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

టిడిపిలో చేరిన వైసిపి సర్పంచి

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని బొట్లపాలెంలో వైసిపి గ్రామ సర్పంచి గంధం యలమంద వైసీపీని వీడి తెలుగుదేశంలో చేరారు. ఈ సందర్భంగా టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆ గ్రామంలోఎన్‌టిఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

20న మండల సమావేశం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 20న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణ అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడిఓ టి ఈశ్వరమ్మ శనివారం తెలిపారు. ఈ సమావేశానికి జడ్‌పిటిసి, ఎంపిటిసి, కో ఆప్షన్ సభ్యులు, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

20న గొర్రెల మార్కెట్ యార్డ్ ప్రారంభం

ప్రజాశక్తి-సిఎస్.పురం

ఈనెల 20న కనిగిరిలో గొర్రెల మార్కెట్ యార్డును శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభిస్తున్నట్లు గొర్రెల సహకార సంఘం జిల్లా అధ్యక్షులు తోడేటి గోపి తెలిపారు. జిల్లాలోని గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షులు, సభ్యులందరూ హాజరు కావాలని కోరారు.

రక్తదానం చేసిన రజ్జబ్‌బాషా

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

టిడిపి ఒంగోలు పార్లమెంటు అధికార ప్రతినిధి, కోవిలంపాడు గ్రామానికి చెందిన షేక్ రజ్జబ్ బాషా శనివారం రక్తదానం చేశారు. ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పామూరులో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆయన రక్త దానం చేశారు. ఆయన తోపాటు కోవిలంపాడుకు చెందిన షేక్ ఖలీల్ రక్తదానం చేశారు.

యుగ పురుషుడు 'ఎన్టీఆర్'

• ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు • రక్తదాన శిబిరానికి విశేష స్పందన



సభలో మాట్లాడుతున్న శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు



దర్శిలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత సాగర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

తెలుగు ప్రజల ఆత్మ గౌరవ ప్రతీక, యుగ పురుషుడు ఎన్టీఆర్ అని, ఆయన ఆశయాలు కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు కోరారు. తెలుగుదేశం వ్యవస్థాపకులు, మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు టిడిపి నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ తెలుగు జాతి కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు రామారావు అని తెలిపారు. సినీ రంగంలోనే కాక రాజకీయ జీవితంలో నిజమైన నాయకుడిలా నిలబడ్డారన్నారు. ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు, పేదలకు కూడు, గూడు, గుడ్డ వంటి సంస్కరణలు తెచ్చి పెట్టారన్నారు. సంపూర్ణ మద్య నిషేధం, రూ.2లకే కిలో బియ్యం వంటి పథకాలు చేపట్టి ప్రజల ఆదరాభిమానాలు పొందారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్టీఆర్ ఆశయాల సాధనకు కృషి చేస్తున్నారన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే దామచర్ల ప్రారంభించారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా 108 మంది రక్తదానం చేశారు. 12 వేల మందికి పైగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ప్రముఖ పారిశ్రామిక వేత్త, జనసేన నాయకులు కంది రవిశంకర్, నగర మేయర్ గంగాడ సుజాత, మంత్రి శ్రీనివాసరావు, యక్కల తులసీరావు, వైవి సుబ్బారావు, టివి శ్రీరామ మూర్తి, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, శింగరాజు రాంబాబు, కొమ్మూరి రవిచంద్ర, రాజ్‌విమల్ గుర్రాల, చుండి శ్యామ్, బండారు మదన్, షేక్ కఫీల్ బాషా, పెద్దిశెట్టి చంద్ర, నండూరి చంద్ర, కార్పొరేటర్లు దాచర్ల రమణయ్య, టి రవితేజ, అంబూరి శ్రీనివాస్, వేమూరి భవానీ, ఆదిపూడి శాండిల్య, బేతంశెట్టి శైలజ, బిజెపి నాయకులు ఈదర మోహన్, టిడిపి మహిళా నాయకురాళ్లు ఆర్ల వెంకటరత్నం, టి అనంతమ్మ, కె కుసుమ కుమారి, మండువ లావణ్య, గంగవరపు పద్మావతి, పసుపులేటి సునీత, బోను దుర్గ, తెలుగు నాడు అంగన్‌వాడీ, డ్వాక్రా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దిశెట్టి వరలక్ష్మి, నిడమానూరి పావని పాల్గొన్నారు.

దర్శి : ఎన్‌టిఆఆర్ 29వ వర్ధంతి సందర్భంగా స్థానిక గడియార స్థంభం వద్ద గల ఎన్‌టిఆర్ విగ్రహానికి, నారపుశెట్టి శ్రీరాములు విగ్రహానికి టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలితసాగర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పిజిఎన్ తాలూకా క్లబ్ ఆవరణలో అన్నదానం ప్రారంభించారు. కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, పట్టణ అధ్యక్షులు వాసు, చిన్న, నీటి సంఘం అధ్యక్షులు డిసి వెలుగొండారెడ్డి, దారం సుబ్బారావు, సంగా తిరుపతిరావు, శోభరాణి పాల్గొన్నారు.

తాళ్లూరు : ఎన్‌టిఆర్ విగ్రహానికి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పులిహార పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, పిన్నిక రమేష్, శాగం కొండారెడ్డి, రమేష్, శ్రీనివాసరెడ్డి, సమర, బడే, కోటిరెడ్డి, మేడం వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

సిఎస్.పురం : ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటంకు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మిట్టపాలెంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇన్‌చార్జి నాగిశెట్టి చినమాలకొండయ్య, బొబ్బూరి రమేష్, బత్తుల వెంకటాద్రి, సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి, జగన్నాథం లక్ష్మి, రామకృష్ణంరాజు, పి రవికుమార్, దౌలత్ కె వెంకట కొండయ్య పాల్గొన్నారు. మండలంలోని రేగులుచిలుక గ్రామంలో జనసేన ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు. జనసేన నాయకులు యారవ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యువతను మోసం చేస్తున్న మోదీ, చంద్రబాబు

ప్రజాశక్తి-దర్శి

కేంద్రంలో అధికారులు ఉన్న నరేంద్ర మోడీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న చంద్రబాబునాయుడు ఇద్దరూ నిరుద్యోగ యువతను మోసం చేసిన వారేనని ఎఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సుబ్బారావు ఆరోపించారు. ఎఐవైఎఫ్ నియోజకవర్గ మహాసభ ఎపిటిఎఫ్ భవన్‌లో శనివారం నిర్వహించారు. మహాసభకు హాజరైన ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఉద్యోగ నోటిఫికేషన్లు కూడా ఇవ్వకుండా మోసం చేశాడని అన్నారు. ఉద్యోగ ప్రకటన ఇవ్వని ప్రధానిగా చరిత్రలో నిలుస్తారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో నిరుద్యోగులకు ఆశాజనకమైన హామీలు ఇచ్చి ఇప్పుడు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు.



మాట్లాడుతున్న ఏఐ వైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్బారావు

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కోరుతూ ఆందోళన

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని కాట్రగుంట పంచాయతీ వెంగళపల్లి సమీపంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు శనివారం రోడ్డుపై ఆందోళన చేపట్టారు. గతంలో విద్యుత్‌శాఖ అధికారులకు కాలనీలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకోలేదన్నారు. ఇటీవల కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని గ్రామాల్లో స్థంబాలు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నారని, తమ ఎస్సీ కాలనీలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. విద్యుత్ అధికారులు పట్టిపట్టినట్టు వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీలకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయకూడదనే నిబంధనలు ఏమైనా ఉన్నాయాని ప్రశ్నించారు. తమ కాలనీపట్ల ఎందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు వివక్షత చూపుతున్నారో అర్థం కావట్లేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఎస్సీ కాలనీ సందర్శించి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో మండల కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు.



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఆందోళన చేస్తున్న కాలనీవాసులు

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి-కొనకనమిట్ల



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మండలంలోని తువ్వపాడు పంచాయితీలోని చౌటపల్లి ఎస్సీ కాలనీ సమీపంలో 565 జాతీయ రహదారిలో శనివారం జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఎస్సీ కాలనీకి చెందిన సిరుగూరి నాగయ్య(60) తెల్లవారు జామున పాల ప్యాకెట్ కొనేందుకు చౌటుపల్లి బస్టాండ్ సెంటర్‌కు కాలినడకన వస్తుండగా మార్కాపురం నుండి పొదిలి వైపు వస్తున్న అశోక్ లైలాండ్ ఆటో అదుపు తప్పి నాగయ్యను ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి భార్య ఉదియమ్మ, నలుగురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కొనకనమిట్ల ఎస్ఐ టి రాజ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-సిఎస్.పురం


స్థానిక మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది శనివారం స్వచ్ఛభారత్, స్వచ్ఛ దివస్‌లో భాగంగా కార్యాలయ ఆవరణలో ఉన్న చెత్తచెదారం తొలగించి పరిశుభ్రం చేశారు. ప్రజలందరూ తమ ఇంటి పరిసరాల్లో శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

గ్రామాల్లో 'స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివస్'

ప్రజాశక్తి- సంతమాగులూరు

మండల పరిధిలోని పలుగ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ జ్యోతిర్మయి సంతమాగులూరులో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రతి నెలా మూడో శనివారం విధిగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. వ్యాధులను అరికట్టడానికి, ఆరోగ్యాన్ని రూపొందించుటకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడానికి, మురుగునీరు పోవడానికి సైడ్ కాలువలు శుభ్రపరుచుట, వీధులను శుభ్రపరుచుట, చెత్త కుప్పలు తొలగించుట, గ్రామాలలోని రోడ్డులకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించుట, అంటువ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టుట, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, బ్లీచింగ్, సున్నం నిల్వ చేసుకొనుట, దోమల నివారణకు పాకింగ్ లాంటి కార్యక్రమాలు గ్రామపంచాయతీ కార్యదర్శులు బాధ్యత తీసుకొని నిర్వహించాలని ఎంపిడిఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి శివరామ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

యద్దనపూడి : మండల పరిధిలోని గ్రామాలలో స్వచ్ఛ ఆంధ్రా- స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా యద్దనపూడి గ్రామంలో మానవహారం నిర్వహించారు. చేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ప్రభాకరరావు మాట్లాడుతూ గ్రామాలలో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన పెంచాలన్నారు. సూచించారు. ఎంపిడిఒ లక్ష్మినారాయణ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తహశీల్దారు రవి కుమార్ మాట్లాడుతూ పారిశుధ్య కార్యక్రమాలలో గ్రామ ప్రజలను కూడా భాగ స్వాములు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీహర్ష, ఎపిఒ రమేష్ బాబు, ఎంఇఒ గోపి, ఇఒపిఆర్ కష్ణ, పంచాయతీ, సచివాలయ వైద్య, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.



భట్టిప్రోలులో ర్యాలీ పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు

కారంచేడు : మండల పరిధిలోని ఆదిపూడి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్రా, స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన రహదారుల్లో చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కష్ణ, పంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు మల్లేశ్వరరావు ,షేక్ రియాజ్, చంద్రశేఖర్, మాదాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరు : ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని టిడిపి మండల అధ్యక్షుడు మైన్నేని మురళీకష్ణ తెలిపారు. కొల్లూరు పంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛ ఆంధ్రా, స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మురళీకష్ణ మాట్లాడుతూ ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. స్వచ్ఛ ఆంధ్రా కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నరసింహారావు, సర్పంచి రమావత్ విజయ, ఉప సర్పంచ్ దూళిపూడి కష్ణ, ఇఒపిఆర్‌డి సునీత పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



కొల్లూరులో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

పర్చూరు : ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎన్ఆర్ఇజిఎస్ పీడీ ఎస్. విజయలక్ష్మి తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా పీడీ మాట్లాడుతూ ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రద్యుమ్న కుమార్, ఇఒఆర్‌డి కె. సత్యనారాయణ, ఎపిఒ బుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి ఏ.మస్తాన్ రావు, బి.నాగేశ్వరరావు, కోట శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది, ఎన్ఆర్ఐ సిబ్బంది, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెరుకుపల్లి: మండల పరిధిలోని పలు గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్రా – స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద అధికారులు, ప్రజా పతినిధులు స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం చెరుకుపల్లి పంచాయతీ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామ పురవీధుల్లోని చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ, తహశీల్దారు పద్మావతి, ఇఒపిఆర్‌డి శీనివాసన్, ఎంఆర్‌కె మూర్తి, మల్లాది రామకష్ణ, దివి రాంబాబు, పంచాయతీ కార్యదర్శి విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : మండల పరిధిలోని గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్రా, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేమూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్‌వి.రమణ, ఎంపిపి డివి. లలితకుమారి, జడ్‌పిటిసి ఉదయ భాస్కరి, ఎపిఎం శ్రీమన్నారాయణ, వేమూరు తహశీల్దారు సుశీల, టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

మేదరమెట్ల : మేదరమెట్ల గ్రామంలో స్వచ్ఛ ఆంధ్రా, స్వచ్ఛ దివన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు స్వచ్ఛ ఆంధ్రా, స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఆర్.రాజేశ్వరి,పంచాయతీ కార్యదర్శి జె.లక్ష్మీకాంత్, వైస్ సర్పంచ్ మన్నే దుర్గారావు , సచివాలయఉద్యోగులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ధర్నాను జయప్రదం చేయాలని.. కరపత్ర ప్రచారం

ప్రజాశక్తి-చెరుకుపల్లి

తాము అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లల మర్రి బాలకష్ణ తెలిపారు. చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా ఏడీ కార్యాలయాల వద్ద నిర్వహించ తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ మండల పరిధిలోని రాజోలు గ్రామంలో చేనేత కార్మికులను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి చేనేత కార్మికునికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, చేనేత రంగంపై జిఎస్‌టిని రద్దు చేస్తామని ఎన్నికల ప్రచారంలో ప్రకటించినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చి 7 నెలలు గడిచినప్పటికీ ఆ హామీలు అమలు చేయలేదన్నారు. బడ్జెట్‌లోనూ చేనేతరంగానికి మొండి చేయి చూపించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు డి.సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు జి. మురళి, జె.వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రదీప్ కుమార్

కుష్ఠువ్యాధిని నిర్మూలించాలి

ప్రజాశక్తి - పంగులూరు

కుష్ఠువ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లెప్రసీ డిపిఎంఒ ప్రదీప్ కుమార్ తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమం ఈనెల 20 నుంచి ఫిబ్రవరి 2 నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి వ్యాధిపై సరైన అవగాహన కలిగించాలన్నారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు, అందంగా మెరిసే జిడ్డు చర్మం, చెవులపై, వీపుపై, ఎదపై, నొప్పిలేని ముడిపెలు, కనురెప్పలు మూతపడకపోవడం ,కాళ్లు, చేతులు తిమ్మిర్లు, అరచేతులు, అరికాళ్ళలో స్పర్శ కోల్పోవడం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేకపోవడం కుష్ఠువ్యాధికి సూచనలని తెలిపారు. చేతుల నుంచి వస్తువులు జారిపోవడం, కాళ్ల చెప్పులు జారిపోవడం, తెలియకుండానే చేతులు, కాళ్లపై బొబ్బలు రావటం, చేతివేళ్లు, కాళ్ల వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం వంటివి కుష్ఠు వ్యాధి లక్షణాలని తెలిపారు. ఇలాంటి లక్షణాలు ఉన్నవారిని గుర్తిస్తే ఎండిటి చికిత్సతో వ్యాధి పూర్తిగా వ్యాధి నయం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ బాల రాజేశ్వరి, హోమియో వైద్యులు డాక్టర్ కష్ణకుమార్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపకరణాలకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి- సంతమాగులూరు

జైపూర్ అలింకో సంస్థ సహకారంతో ఎలక్ట్రికల్ ఛార్జింగ్ ట్రై సైకిళ్లు, సంక కర్రలు, వినికిడి మిషన్లు, వీల్ చైర్ల కోసం మండలంలోని వికలాంగులు దరఖాస్తు చేసుకోవాలని వికలాంగుల సమాఖ్య మండల అధ్యక్షులు తోలేటి కోటేశ్వరరావు తెలిపారు. 60 సంవత్సరాలు నిండి వినికిడి లోపం ఉన్న వద్ధులు వినికిడి మిషన్ల కోసం ఈనెల 18, 19వ తేదీల్లో ఆధార్, రేషన్, సదరం సర్టిఫికెట్స్ జిరాక్స్, మరియు సెల్ నెంబర్, పాస్ పోర్ట్ సైజ్ ఫొటోతో సంతమాగులూరు లోని వికలాంగులు సమైక్య కార్యాలయంలో దరఖాస్తు అందజేయాలన్నారు. అర్హులైన వారికి ఈనెల 26న రిపబ్లిక్ డే సందర్భంగా ఉపకరణాలు అందజేస్తారని తెలిపారు. పూర్తి వివరాల కోసం 99 66 737799 సెల్ నంబర్‌ను సంప్రదించాలన్నారు. మండల పరిధిలోని వికలాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోటేశ్వరరావు తెలిపారు.

రహదారి నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-బాపట్ల

వాహన చోదకులు రహదారి నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని బాపట్ల మోటారు వాహన తనిఖీ అధికారి డివి. రంగారావు తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా రంగారావు మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి ఫిబ్రవరి 15 వరకూ నెల రోజులపాటు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణకు వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. వాహనాలు అతివేగంతో నడిపి ప్రమాదాల బారిన పడకుండా క్షణం క్షణం అనుక్షణం రహదారిపై జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నకుమారి, కిషోర్ బాబు, అంకమ్మరావు, సిబ్బంది, వాహన చోదకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రంగారావు

స.హ.చట్టాన్ని కాపాడుకోవాలి

రాష్ట్ర సమాచార కమిషనర్ పి. శామ్యూల్ జోనాథన్

ప్రజాశక్తి -బాపట్ల

సహచట్ట ద్విదశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించి చట్టాన్ని మరింత వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని రాష్ట్ర సమాచార కమిషనర్ పి. శామ్యూల్ జోనాథన్ పిలుపునిచ్చారు. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ద్వి దశాబ్ది ఉత్సవాలను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి.సాయిబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శామ్యూల్ మాట్లాడుతూ సహ చట్టం నిర్వీర్యం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. జిల్లా అధికారులు ప్రతి నెలా మూడో శుక్రవారాన్ని 'సహ చట్ట దినోత్సవం' గా పాటిస్తూ సహచట్ట అమలును పర్యవేక్షించాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి రాష్ట్రంలో వెబ్ పోర్టల్ ద్వారా సహ దరఖాస్తుల స్వీకరణకు చర్యలు చేపడుతుందన్నారు. ప్రజలతో ముడిపడి ఉన్న విధానపరమైన అంశాల పనితీరు ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి ఒక్కరికి ఉంటుందన్నారు. సమాచార హక్కు చట్టం దీనికి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనంతరం శామ్యూల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కవిత సర్వీస్ ఆర్గనైజేషన్ ప్రచురించిన వారోత్సవ కరపత్రాలను కమిషనర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిడిపిఒ లక్ష్మీపార్వతి, శ్రీనివాస్, మౌనిక, నాయకులు యువి. రామారావు, ఫోరం సభ్యులు జివి, మానం అప్పారావు, కరణం రవీంద్ర, మానవత సభ్యులు ప్రసన్న, వంకాయలపాటి హరిబాబు, వాసుదేవరావు, కేశవులు, బొలగానివెంకటేశ్వర్లు, మోహన్ కుమార్, న్యాయవాది జమ్రుద్ బాషా, గుదే రాజారావు



మాట్లాడుతున్న శామ్యూల్ జోనాథన్

కళలు సంస్కృతికి ప్రతిరూపాలు

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని ఉప్పుగుండూరులో కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో ఒంగోలు సిమ్స్ చర్మవ్యాధుల ఆసుపత్రి, శ్రీరాఘవేంద్ర శ్రీనివాస ఆసుపత్రి వారి సహకారంతో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వైద్యశాలల డాక్టర్లు వి.చంచయ్య, కె.నవీన్ బాబు 100 మందికి చర్మవ్యాధులు, జనరల్ వ్యాధులకు చికిత్స చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం డాక్టర్లను నిర్వాహకులు జ్ఞాపికలు అందజేసి శాలువాతో సనన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు కాట్రగడ్డ చంద్రబాబు, కమిటీ సభ్యులు కనగాల రామకృష్ణ, నల్లూరి మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు

ఎన్టీఆర్ కళాపరిషత్ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం



వేడుకలను ప్రారంభిస్తున్న నల్లూరి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కళలు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతిరూపాలని ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం రాత్రి మున్సిపల్ పబ్లిక్ గ్రౌండ్‌లో జరిగిన ఎన్టీఆర్ కళాపరిషత్ 27 వార్షికోత్సవ ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళలను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుందని విమర్శించారు. 25 ఏళ్లుగా ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబుకు తోడ్పాటు అందిస్తున్న సహచరులకు అభినందనలు తెలిపారు. వెల్ విషర్ శంకర్ సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో బెజవాడ వెంకట్రావు, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. తొలుత సన్నాయి కచేరి, మక్కినవారిపాలెం మాదల యాదయ్య నేతృత్వంలో ప్రదర్శించిన కోలాటం అలరించింది.



ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శన

ఎన్టీఆర్‌కు కళాకారుల నీరాజనం

ఎన్‌టిఆర్ వర్ధంతిని పురస్కరించుకొని కళాకారులు ప్రదర్శించిన నృత్య రూపకం, చందు డాన్స్ అకాడమీ వారు తమ ప్రదర్శనల ద్వారా ఎన్టీఆర్ ప్రస్థానాన్ని వివరించారు. వేదాంతం రామలింగ శాస్త్రి దర్శకత్వంలో ఆయన శిష్య బృందం ప్రదర్శించిన భక్త ప్రహ్లాద, కూచిపూడి నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలు ద్వారా ఎన్టీఆర్‌కు నీరాజనాలు అర్పించారు.

పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేయాలి

మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

ప్రజాశక్తి-టంగుటూరు



ర్యాలీలో పాల్గొన్న మంత్రి స్వామి, దామచర్ల సత్య

పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు “స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్” కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. శనివారం టంగుటూరు మండలంలోని తూర్పునాయుడుపాలెంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో మారిటైౖ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో కలిసి స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది దేశంలోనే పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేయాలన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌తో పాటు లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌పై కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. వేస్ట్ మేనేజ్మెంట్‌పై బాగా పనిచేసే వారిని ప్రోత్సహిస్తూ రాష్ట్ర స్థాయిలో అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున బహుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఓడిఎఫ్ ప్లస్ కూడా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఏపీ మారిటైౖం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ, “స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్” కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పరిసరాలు, గ్రామాలు పరిశుభ్రంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి కుమార్, అధికా రులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

చీమకుర్తి: స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ పాల్గొన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి నెలా మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు కాట్రగడ్డ రమణయ్య, మన్నం ప్రసాదు, యడ్లపల్లి రామబ్రహ్మం, గొల్లపూడి సుబ్బారావు, కందిమల్ల గంగాధర్ రావు, సూరంపల్లి హనుమంతరావు, వార్డు కౌన్సిలర్లు గొల్లపూడి రమాదేవి, గోరంట్ల అంజలి, కోటేశ్వరరావు, గంగుల శివపార్వతి, మున్సి పల్ కమిషనర్ రామకృష్ణయ్య, పాల్గొన్నారు.

శింగరాయకొండ: స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి.జయమణి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏవో జివి.కష్ణారావు, ఈవోఆర్‌డీ టి.సుధాకర్‌రావు, ఏపీవో సుధాకర్, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ చిమట సు ధాకర్ పాల్గొన్నారు.

మద్దిపాడు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు సందర్శించారు. సిబ్బం ది చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఏపీని తీర్చి దిద్దాలనే లక్ష్యంతో 12 నెలలకు 12 థీమ్‌లతో ఈ ప్రోగ్రాంను నిర్వహించనున్నారని చెప్పారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులన్నింటినీ పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు టి.ఆనంద్ మోహన్, శిరీష చందన, వినీల చౌదరి, సిహెచ్.రజిత కుమారి పాల్గొన్నారు.

గ్రంథాలయంలో..

ప్రజాశక్తి-ఒంగోలు: స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, సిబ్బంది పాఠకులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రంథాలయంలో పుస్తకాలు, ర్యాకులు, గ్రంథాలయ పరిసర ప్రాంతంలో దుమ్మూ ధూళి, చెత్త లేకుండా శుభ్రం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, పి.ఇమ్మానుయేలు, యస్.అనిల్‌బాబు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలపై ఆగ్రహ‘జ్వాల’



సామాన్య ప్రజలపై ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్ బారాలను మోపుతూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న నేపథ్యంలో బోగి మంటల్లో విద్యుత్తు బిల్లులను దగ్ధం చేసి తమ నిరసన తెలపాలని సిపియం, ప్రజాసంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు విద్యుత్ వినియోగదారులు ఈ సంక్రాంతి పండుగలో భాగంగా జరిపే బోగిమంటల ద్వారా విద్యుత్ బిల్లులపై తమ వ్యతిరేకతను తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం తమ హయాంలో ఏడుసార్లు విద్యుత్తు చార్జీలు పెంచి ప్రజలను ఇబ్బంది పెట్టిందని ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ నేడు అధికారంలోకి వచ్చాక అదే పంథాలో విద్యుత్ బిల్లుల భారాలను ప్రజలపై మోపుతుంది. గతంలో స్మార్ట్ మీటర్ విధానాన్ని వ్యతిరేకించి ప్రస్తుతం అదే మీటర్లను అందరికీ బిగించే ప్రక్రియ ప్రారంభించింది. అదానితో టిడిపి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని, తక్షణమే స్మార్ట్ మీటర్ విధానాన్ని, ట్రూ అప్ చార్జీల భారాన్ని ప్రభుత్వం ప్రజలపై మోపకుండా దాన్ని ప్రభుత్వమే భరించాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు.

సాంప్రదాయ సంక్రాంతి పండగను తెలుగు తమ్ముళ్ళు ఈ ఏడాది తుంగలో తొక్కారు. సంక్రాంతి సంబరాల పేరుతో చట్టవిరుద్ధంగా కోళ్ళపందేలను భారీ ఎత్తున నిర్వహించారు. గత వైసిపి ప్రభుత్వంలో మాదిరి ఇప్పటికే ఇసుక అక్రమరవాణా, రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం, మద్యం సిడికేట్ వ్యవహారాల్లో తలదూర్చిన తెలుగు తమ్ముళ్ళు అధికారం అండగా పోలీసులను నిలువరించి భారీ ఎత్తున కోడి పందేల బరులను సిద్ధం చేసి లక్షల రూపాయల పందేలు కాశారు. ప్రధానంగా జిల్లాలోని రేపల్లె, బాపట్ల, వేమూరు నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున కోడి పందేలు నిర్వహించారు. విఐపిల కోసం ప్రత్యేక బరులు నిర్మించారు. రెవెన్యూ మంత్రితో పాటు, పలువురు ఎమ్మెల్యేలు వచ్చి కోళ్ళపందేలను తిలకించారు. బరుల వద్ద అక్రమ మద్యం విక్రయాలు, పలురకాల జూదాలు, రికార్డింగ్ డాన్సులను నిర్వహించారు. సంక్రాంతి కోడి పందేలను నిలువరించడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం విఫలమయ్యారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో భారీ ఎత్తున కోడి పందేలు జరిగినా వారు అటువైపు వెళ్ళలేదు. అధికారం అండ లేకుండా గ్రామాల్లో అక్కడడక్కడా జరిగిన కోడిపందేలను మాత్రం పోలీసులు నిలువరించగలిగారు.

ప్రకాశం, బాపట్ల జిల్లాలో గడచిన వారం రోజుల పాటు పలురకాల కారణాలతో అత్యధికంగా మరణాలు సంభవించాయి. దాదాపు రెండు జిల్లాల పరిధిలో అన్ని రహదార్లపై ప్రమాదాలు జరిగి పలువురు మరణించగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. బెస్తవారి పేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు పచ్చాకు కూలీలు మరణించారు. శింగరాయకొండ పాకల వద్ద సముద్రంలో మునిగి అలల తాకిడికి కొట్టుకుపోయి నలుగురు మరణించారు. విద్యుత్ షాక్‌తో మరణాలు జరిగాయి. చీరాలలో గుండెపోటు కారణంగా ఇరువురు సోదరులు ఒకరి తరువాత మరొకరు మరణించారు. కురిచేడు మండలంలో ఒక యువకుడు అనుమానాస్పదస్థితిలో మరణించాడు. సంతమాగులూరు, బల్లికురవ, వేటపాలెం, చీరాల ప్రాంతాల్లో పలు రహదారి ప్రమాదాలు సంభవించాయి. రహదార్లు సరిగ్గా లేకపోవడం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, ఇరుకు రోడ్లు కూడా ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న రహదారి భద్రతా మాసోత్సవాల్లో అయినా రోడ్లను బాగుచేయాల్సి ఉంది.

బాపట్ల, ప్రకాశం జిల్లాల పరిధిలో ఉన్న పలు రాష్ట్ర రహదారులను, జాతీయ రహదారులుగా మార్చాల్సి ఉంది. ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాల పరిధిలో ఉన్న పలు రహదారు పరిశీలన కోసం కేంద్రబృందం రానుంది. గుంటూరు నుంచి నాగులప్పలపాడు వయా ప్రత్తిపాడు, పెద్ద నందిపాడు, పర్చూరు, ఇంకొల్లు మీదుగా నాగులుప్పలపాడు వరకు ఉన్న 83 కిలోమీటర్ల రాష్ట్ర రహదారిని, జాతీయ రహదారిగా మార్చాలి. అద్దంకి నుంచి మోటుపల్లి వయా రేణగివరం, అలవలపాడు, చందలూరు, కొణికి, ఇంకొల్లు మీదుగా మోటుపల్లి వరకు 40 కిలోమీటర్లు రాష్ట రహదారిని, జాతీయ రహదారిగా మార్చాలి. బాపట్ల నుంచి మార్టూరు వయా నర్సాయపాలెం, కంకటపాలెం, చెరుకూరు, వీరన్నపాలెం, కొమరినేని వారి పాలెం, ఉప్పుటూరు, పర్చూరు, యద్దనపూడి మీదుగా డేగరమూడి జాతీయ రహదారి 16 వరకు ఉన్న 53 కిలోమీటర్ల రాష్ట్ర రోడ్డును జాతీయ రహదారిగా మార్చాల్సి ఉంది. మరమ్మతులకు గురైన రహదార్లను తక్షణమే బాగుచేయాల్సి ఉంది. పలు రహదారులు బ్రిడ్జిల వద్ద దెబ్బతిని ఉన్నాయి. సిమెంట్ కూడా పోయి, లోపల ఉన్న ఇనుపచువ్వలు బయటకు వచ్చి ఉంటున్నాయి. ఇక్కడ ఉన్న పెద్ద గుంతలు ప్రమాదభరితంగా ఉంటున్నాయి.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా

వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-కొత్తపట్నం

వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని కొత్తపట్నం ఎస్సై సుధాకర్ అన్నారు. శనివారం ఆయన కొత్తపట్నంలో పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక లోడుతో వెళుతున్న ఆటోలను, పరిమితికి మించి కూలీలను ఎక్కించుకుని వెళ్తున్న ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓవర్ లోడింగ్, అతివేగం, అజాగ్రత్తల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.నిబంధనలు పాటించని వాహనదారులకు అపరాధ రుసుం విధించినట్లు ఎస్ఐ తెలియజేశారు.

మద్దిపాడులో..

మద్దిపాడు: మండల పరిధిలోని సీతారాంపురం కొష్టాల సెంటర్ వద్ద శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



కేక్ కట్ చేస్తున్న నాగసత్యలత

ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు సతీమణి నాగ సత్యలత జన్మదిన వేడుకలు శనివారం స్థానిక అన్నవరప్పాడులోని శివం ఫౌండేషన్‌లో ఘనంగా నిర్వహించారు. గుండ్లకమ్మ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముందుగా ఆమె కేక్ కట్ చేయగా అనంతరం ఆమెకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఆమె శివం పౌండేషన్ ఆవరణలోని నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనాథలకు నాగసత్యలత దుస్తులు పంపిణీ చేశారు. కమ్మ సేవాసమితి అధ్యక్షుడు మండవ మురళీ కృష్ణ ఆధ్వర్యంలో రమేష్ అనే యువకుడికి రూ.45 వేలు ఆర్థిక సాయాన్ని నాగసత్యలత చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండ్లకమ్మ సాహిత్య సేవ సమితి అధ్యక్షులు మండవ సుబ్బారావు, దుగ్గినేని వెంకట్రావు, కాట్రగడ్డ రఘుపతి, ఒంగోలు నగర అభివృద్ధి సమితి అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, శివం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపూడి శ్రీహరి, మండవ లావణ్య, జి.శ్రీనివాసరావు, కార్పొరేటర్ చింతపల్లి గోపినాథ్ పాల్గొన్నారు.